తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

07 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 63

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

### ఆదార్ అనుసంధానంతో ప్రయోజనం

తరంగాలు-హైదరాబాద్,
రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా ఆధార్ అనుసంధానంతో పాటు సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ విధానం అములు

-మిగతా 2 లో




-మిగత

## బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం

- ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం
- మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం
- అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి

తరంగాలు-న్యూఢిల్లీ,
బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితంగా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్(÷ూ ఏజీతిబఠజీనీజీస)..పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితులు లేవని వెల్లడించారు. 'భారతీయలను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12-13 వేల మంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ మాజీ

-మిగతా 2 లో



## మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ

### ఆస్పత్రికి తరలించి చికిత్స

న్యూఢిల్లీ,
భాజపా సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ మరోమారు అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం ఆయనను దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్చినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. 96 ఏళ్ల ఆడ్వాణీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో

-మిగతా 2 లో

# అమెరికాలో బిజీగా సీఎం రేవంత్

- పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు
- తెలంగానలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు
- ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

తరంగాలు-హైదరాబాద్,
టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో

-మిగతా 2 లో





## చిన్న పత్రికల అక్రిడిటేషన్ కార్డులపై హైకోర్టు కీలక నిర్ణయం

### అక్రిడిటేషన్ రూల్స్ లో కొంత భాగాన్ని కొట్టివేసిన హైకోర్టు

తరంగాలు హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి
పత్రికల్లో పనిచేసే వారికి ప్రభుత్వ గుర్తింపు అక్రిడి టేషన్ కార్డుల జారీలో చిన్న పత్రికలను ఎ, బి, సి, డిలుగా విభజించడం చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. దినికి సంబంధించి జీవో 239 షెడ్యూలు-ఇలోని నిబంధలను కొట్టివేసింది. అక్రిడిటేషన్‌కు సంబంధించి 2016లో జారీచేసిన జీవో లోని నిబంధనలు వివక్షా పూరితంగా ఉన్నాయని, వాటిని కొట్టివేయా లంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన టి.కృష్ణ మరో ముగ్గురు 2016లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో

-మిగతా 2 లో



## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,

-మిగతా 2 లో

# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు



- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,
గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్

-మిగతా 2 లో



## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

### డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

న్యూఢిల్లీ,
దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితఉపసంహరించుకున్నారు. సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరు

-మిగతా 2 లో



## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

### ఆందోళన కలిగిస్తోందంటూ కెటిఆర్ పోస్ట్

తరంగాలు-హైదరాబాద్, తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా

-మిగతా 2 లో

## రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

(మొదటి తరువాయి)


చేస్తున్నారు. కొందరు అధికారులు, రేషన్‌డీలర్లు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వ సర్వేల్లో తేలింది. మొత్తం సరుకులను డీలర్లు మిగులు చూపకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాస్తవానికి ప్రతి రెవెన్యూ అధికారులు రేషన్ దుఖానాలను సందర్శించి మిగిలిన సరుకులు నిలువ ఉన్నాయో లేదో వాటిని పరిశీలించి మిగిలిన సరుకులు వచ్చే నెలకు కేటాయింపు చేయాల్సి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతోంది. రూపాయి కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కోట్లాది నిధులను ఖర్చు చేస్తోంది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానంతో పాటు స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను, ఆధార్ అనుసంధానం విధానాన్ని అమలు చేస్తే 30 శాతం వరకు రేషన్ సరుకులు ఆదా అయ్యే అవకాశముంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంతో రేషన్‌కార్డులు గల లబ్ధిదారులకు ఎవరో ఒక్కరు వచ్చి వేలుముద్రలువేసి సరుకులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గడువులోపు ఎంతమంది వినియోగదారులు దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లారో రికార్డవుతుంది.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ




(మొదటి తరువాయి)

ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జులై మొదటివారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీలో జన్మించిన ఆడ్వాణీ సుదీర్ఘకాలం పాటు భాజపాలో పనిచేసి రాజకీయ కురువృద్ధుడిగా పేరుగాంచారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారతరత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే.

## చిన్న పత్రికల అక్రిడిటేషన్ కార్డులపై హైకోర్టు కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)



కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల వల్ల చిన్నపత్రిక ల్లో పనిచేసే జిల్లా, నియోజ కవర్గ స్థాయి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రయోజనాలు లభించడం లేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం చిన్న పత్రికలను విభజించ డానికి ప్రభుత్వం సహేతుక కారణాలను పేర్కొనలేదని, ఆ నిబంధనలు చెల్లవని స్పష్టం చేసింది. ౦౦డు నెలల్లో చిన్న పత్రికల జిల్లా, నియోజకవర్గ విలేక రులకు ప్రయోజనం కలిగిం చేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించింది.

# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ౧÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో



హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది.

ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్ట్రాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

# బంగ్లాదేశ్ పరిస్థితులపై కన్నేసి ఉంచాం

(మొదటి తరువాయి)

ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. షేక్ హసీనాను గద్దె దింపడం వెనక విదేశీ కుట్ర ఏమైనా ఉందా..? అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొ÷ల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలివెళ్లిపోవడం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు.



# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

(మొదటి తరువాయి)

ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2



లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు. కేంద్రప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించుకోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బ్జడెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు మీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణమాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాఫీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల. రైతు బీమా స్కీంను కంటిన్యూ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పనికి మాలిన రాజకీయాలు బంద్ చేసుకోవాలని సూచించారు తుమ్మల.

## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

(మొదటి తరువాయి)

మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా రిలీజైన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడించారు.

ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాంకాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ ఎంఎ÷-లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు. గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్‌ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగారన్ని విస్మరిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ సర్కారును కోరారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

(మొదటి తరువాయి)

కాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరించుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయిదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. బుధవారం విచారణ జరగనున్న నేపథ్యంలోకేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్‌షీట్ లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళైనా విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా కవిత బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది.

# ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలి...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని 28వ వార్డు సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం 1,3 అంగన్ వాడిలలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలు,బాలింతలకు సిపిఆర్ఓ మమత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్ వైజర్ పద్మ మాట్లాడుతూ ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని, ఏ ఇతర ఆహార పదార్థలు ఇవ్వకూడదని అన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలను తప్పకుండ ఇవ్వలన్నారు.తల్లులకు వయస్సుకు తగ్గ బరువు 6 నెలల నుండి 2 సం.ముల వరకు బరువుకు తగ్గ ఎత్తు ఉండాలని వివరించినారు.తల్లిపాల తో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని వివరించినారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆర్ చంద్రకళ, షలున, షాహిన,హెల్పర్ శైలజ, తల్లులు ,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన

## – మహబూబాబాద్ రూరల్ పోలీసులు





**తరంగాలు– మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగిలిగొండ గ్రామానికి రూరల్ ఎస్.ఐ దీపిక తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ కు వెళ్ళింది. తిరిగి వస్తుండగా ధూద్య తండ వద్ద ఈదురు గాలులతో రోడ్డుకు అడ్డంగా చెట్టు కూలింది. దీంతో ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రూరల్ ఎస్.ఐ దీపిక తన సిబ్బందితో కలిసి రవాణాకు అంతరాయం కలగకుండా చెట్లను రోడ్డు మీద నుండి తొలగించారు.అయితే రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను స్వయంగా పోలీసు అధికారులే తొలగించడంతో వాహనదారులతోపాటు ప్రజలు పోలీసులకు అభినందనలు తెలిపారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ కి నివాళులు


## –ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా యుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులు ప్రజా గాయకులు తమ పాటలను తూటాలుగా వదిలి ప్రజలను చైతన్య పరుచుతూ నియంతల పాలనపై పోరాటం చేసిన గొప్ప నాయకులు గద్దర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక కూడా నియంత పాలనలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని గ్రహించి వారిని గద్దె దించేందుకు తన గళం విప్పి పోరాడి. నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవ్వడానికి కృషి చేసిన వారు అని అన్నారు...కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వారు మనలో లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల జారీలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## –టీఎస్ జెయు




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి అన్ని పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు నివ్వడాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) స్వాగతించింది. ఈ మేరకు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యుజెఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్,కోశాధికారి పాపాని నాగరాజు లు మాట్లాడుతూ టీఎస్ జెయు, టిజెఎ, టిజెజెఎసిల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విధితమే. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా చిన్న పత్రికలలో పనిచేసే జిల్లా, నియోజకవర్గస్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డులు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016 లోని షెడ్యూల్ 'ఈ' ను హైకోర్టు కొట్టి వేయటం అభినందనీయమన్నారు. చిన్న పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏబిసిడి కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ధర్మసనానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన





**తరంగాలు/అడవిదేవులపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 5 తేదీ నుండి 9 వ తేదీ వరకు చేపట్టిన"స్వచ్ఛదనం పచ్ఛదనం" కార్యక్రమములో భాగంగా (2 వ రోజు) మంగళవారం అడవిదేవులపల్లి మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేసి క్లోరినేషన్ చేసారు. అదేవిధంగా అడవి దేవులపల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, పిడి డిఆర్డిఏ ,మండల అధికారుల సమక్షంలో ఆశా వర్కర్లు అంగన్వాడీలు, వైద్య సిబ్బందితో పాఠశాల విద్యార్థులకు, సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం పచ్ఛదనంపై అవగాహన సమావేశం నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులతో వ్యక్తిగత పరిశుభ్ర విషయంలో సలహాలు సూచనలు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నల్లగొండ చేసారు.అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫారంలు పంపిణీ చేసి,పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో పూర్ణచందర్ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, పిడి డిఆర్డిఏ నాగిరెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రావు , ఎంపీఓ మోసిన్ అహ్మద్, హెడ్మాస్టర్ వరలక్ష్మి , స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్,, ఏపీవో సూర్య నాయక్ ,మెడికల్ ఆఫీసర్ హాజరత్ మహమ్మద్ , ఏపిఎం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి సహకరించాలని మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాయించు నరసింహా ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి మాట్లాడుతూ మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ,సహకారాలు అందించాలని, సంఘం భవనం నిర్మాణానికి ఎంపీ,ఎమ్మెల్యే నిధుల నుండి కొంత బడ్జెట్ కేటాయించిసంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు.పట్టణ అధ్యక్షుడు నరసింహా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో నాయి బ్రాహ్మణ లకు మొదటి అవకాశం ఇవ్వాలని,కుల వృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఇల్లులు మంజూరు చేయాలని,పేద విద్యార్థిని విద్యార్థులకు చదువులకు స్కాలర్ షిప్ లు అందే విధంగా చూడాలని,ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా 50 సంవత్సరాలు దాటిన ప్రతి నాయి బ్రాహ్మణుని కి ప్రభుత్వం నుండి వచ్చే పింఛన్ లు ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగపల్లి కృష్ణమూర్తి,పట్టణ గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ,కార్యదర్శి సైదులు,కోశాదికారి వెంకన్న, పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, సర్వ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అన్నకు ఘనమైన నివాళి

## –ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారులు




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్నకి ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్ద ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం నుండి పాత బస్టాండ్ వరకు కళాకారులు ఆటపాటలతోప్రదర్శన గా ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ పాత్ర మరువలేనిదని అన్న చేసిన ప్రజా ఉద్యమం ఆటపాటను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అన్న చూపించిన బాటలో కళాకారులందరూ ముందుకు నడుస్తూ ఆశయ సాధన కోసం ముందుకు పోతామని అన్నారు.ఈ సందర్భంగా ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గద్దర్ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధిలో కొంతమంది కళాకారులకు గత ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించా రూ కానీ ఎంతోమందిని నిరుద్యోగ కళాకారులు కళ ను పాటను నమ్ముకుని ఉన్నారు. అలాంటి నిరుద్యోగ కళాకారుల కుటుంబాలలో ఈ ప్రజా ప్రభుత్వం వెలుగులు నింపాలని మరి కొంతమంది కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని వేడుకొన్నారు.గద్దర్ ఆశయ సాధనను ముందుకు తీసుకుపోతూ ప్రజా పాలన ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారులు ఈ ప్రభుత్వాన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన నిరుద్యోగ కళాకారులు అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు ప్రధాన కార్యదర్శి ఆరెంపుల సతీష్ మహిళా అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మీకాంతం కోశాధికారి పెద్దపాక విజయ్ కుమార్ సహాయ కార్యదర్శి కాలంగి లలిత జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మనోజ్ ప్యాడ్ లక్ష్మణ్ మోదుగు గోవిందు డప్పు శ్రీకాంత్ డోలక్ నరేష్ నాగులు మీరా అనిత నరసింహారావు డప్పు వెంకట్ రాజు గోపి రాంబాబు మహేష్ నరేందర్ తదితర కళాకారులు పాల్గొని నివాళులర్పించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ధరావత్ సురభి నాయక్.

**తరంగాలు/ పాలేరు ఆర్సీ :-**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని వక్తలు ప్రతిజ్ఞా చేశారు . వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా కార్యదర్శి స్పందన అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూఖ్య ఉపేంద్ర బాయి మాట్లాడారు . తన ఆటపాటలతో తాడిత పీడిత , బహుజన ప్రజల తరపున గద్దర్ ప్రజా యుద్ధ నౌక గా మారి మరో ప్రపంచం కోసం తుపాకీ గుండు ను జీవితాంతం భరించా రని , తన సైద్ధాంతిక నిబద్ధతను కోల్పో లేదని కొనియాడారు . గద్దర్ ఏ ఆశయ సాధనకు తన జీవితాన్ని అంకితం చేశారో ఆ ఆశయ సాధనకు తాము కృషి చేస్తామని పేర్కొన్నారు . సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ విప్లవ పదానికి గద్దర్ పర్యాయ పదం గా ప్రజల హృదయాలలో చిరస్థాయి స్థానం సంపాదించు కున్నారని కొనియాడారు . ఆయన ఆశయాలను తాము సాధిస్తామని తెలిపారు . వీర నారి మణుల ఆశయ సాధన సమితి సలహాదారులు పుల్లూరి



నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు గద్దర్ తన విరచిత గేయాలు , గళం ద్వారా మలిదశ ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని , తెలంగాణ ప్రజలకు గద్దర్ నిత్య స్మరణ కరత నిలిచి పోయారని కొని యాడుతూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రకటించారు . తొలుత గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వక్తలు ఆహుతులు అందరూ గద్దర్ ఆశయాలు సాగిస్తామని ప్రతిజ్ఞ నిర్వతించారు . ఈ సందర్భంగా నే జయ శంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి , నివాళులర్పించారు . నివాళులర్పించారు . తొలి, మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ , కొత్తపల్లి జయశంకర్ సార్ అలుపు ఎరుగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ అస్తిత్వానికి సార్ ప్రతీక లాంటి వారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , నాయకులు కల్పన, జ్యోతి , చందు , త్రివేణి , భవాని , నాగమణి , జాన్ బి పార్వతి , లలిత , లక్ష్మీకాంత , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బాణోత్ బద్రు ,రవీందర్ నాయక్, నాగేశ్వరావు, కృష్ణ కార్తీక్ , ప్రకాష్ , వెంకటనారాయణ , అశోక్ ,మురళి ,జగదీష్ ,శ్రీనివాస్, సురేష్ లు పాల్గొనగా వీర నారి మణుల ఆశయ సాధన సమితి సాంస్కృతిక విభాగం గాయకులు ఫక్రుద్దీన్ , నారాయణ , కొమ్ము రమా , పెద్ద పాక విజయ లు గద్దర్ , జయ శంకర్ సార్ లను స్మరిస్తూ పాటలు పాడారు.

## సి.యం.ఆర్.యఫ్ చెక్కును పంపిణీ చేసిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గం.ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందు మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేట వాస్తవ్యుడు, జీ. లింగయ్యకు మంజూరైన 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి, ఎమ్మెల్సీ తో పాటు కౌన్సిలర్ చిలుకూరు రమాదేవిశ్యామ్, పిసికే ప్రసాద్,హనుమాన్ పేట యువకులు మహేష్ యాదవ్,యాదగిరి,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**-తిరునగర్ భార్గవ్**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మన మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపితగా ప్రో"జయశంకర్ సార్ ను ప్రకటించాలి.

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు**

**తరంగాలు/ ఖమ్మం బ్యూరో :-**



నగరంలో మంగళవారం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ , ప్రజా గాయకుడు గద్దర్ , ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ , తెలంగాణ చిన్నమ్మగా పేరుందిన సుష్మ స్వరాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లో ఎంతో సహకరించారని వీరి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అలాగే వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు . ఇలాంటి మహనీయులను మనం కోల్పోవడం చాలా బాధాకరమని ఒక నిమిషం మౌనం పాటించారు . ఇంకా వారు జీవించి ఉంటే మరెన్నో ఉద్యమాలకు నాంది పలికి మరెన్నో సాధించేవారమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , డోకూపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , కొప్పెర జానకి రాములు , బచ్చుల పద్మచారి , అడప ప్రవీణ్ కుమార్ , గజ్జి సుధాకర్ , లింగన బోయిన సతీష్ , బత్తిని మధు గౌడ్ , పమ్మి రవి , చెరుకుపల్లి నాగేశ్వరావు , పెల్లూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు , బెల్లంకొండ నాగేశ్వరావు , దరిపల్లి వీరబాబు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , తీగల రాము , రెడ్డి బోయిన వరలక్ష్మి , రచ్చ రామారావు , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , కృష్ణవేణి , పద్మ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**తరంగాలు న్యూస్ భూపాలపల్లి జిల్లా**



జుకల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు. ప్రధానోపాధ్యాయులు కృష్ణగారు మాట్లాడుతూ తన జీవితాంతం తెలంగాణ ఏర్పాటుకై పోరాటం చేస్తూ తెలంగాణ సైద్ధాంతిక విధానాలతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అతని సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జయశంకర్ గారు పాఠశాల విద్యార్థి దశలో నైజాం నిరంకుశ విధానాలను ధిక్కరించిన ధైర్యశాలి అని 1952 ముల్కీ ఆందోళనల నుండి మొదలుకొని వివిధ దశల్లో ఏర్పడిన తెలంగాణ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని తెలియ జేశారు.ఎంతోమంది నాయకులకు సైద్ధాంతిక భావజాల ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జయశంకర్ సార్ అని ఫీజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక రాణి, మమత, ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప, మహమ్మద్ రఫీ రూపశ్రీ. రవీందర్.. శ్రీనివాస్ యోగనంద చారీ పాల్గొన్నారు.

## ప్రజలకు రేషన్ సక్రమంగా సరఫరా చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**తరంగాలు/ఖమ్మం అర్బన్ ప్రతినిధి ఖమ్మం :**



ప్రజలకు రేషన్ సరఫరా సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం నగరంలోని బురహాన్ పురం లోని రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేశారు. రేషన్ షాపులో స్టాకు పరిశీలించారు.స్టాకు వివరాలు రేషన్ షాపులో ప్రదర్శించాలన్నారు. ప్రజలకు రేషన్ పంపిణీ వేళలు పాటించాలని, ఫిర్యాదులు లేకుండా చూడాలని అన్నారు.అక్రమ నిల్వలు, నిబంధనల ఉల్లంఘనలు ఉపేక్షించేది లేదని, అక్రమ నిల్వలు చేస్తే తగుచర్యలు తీసుకుంటామన్నారు.

## కేరళ,వాయనాడు వరద బాధితులకు విరాళాలు సేకరణ

**-కేరళ వాయనాడు వరద బాధితులను ఆదుకోండి సిపిఎం త్రీ టౌన్ కమిటీ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం త్రీ టౌన్ సిపిఎం/ కేరళ వాయనాడు వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ కేరళ వాయినాలు వరదలు రావడం వల్ల చాలామంది ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని 400 మంది మృతి చెందటం చాలా బాధాకరమైన తెలిపారు.ఇండ్లు వస్త్ర సామాగ్రి మొత్తము వరదల్లో కొట్టుకుపోయినవి తెలిపారు అందుకనే ప్రజలందరూ వరద బాధితులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు బండారు యాకయ్య, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం వీరబాబు, టీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే బాబు, పోతురాజు జార్జి, సారంగి పాపారావు, యర్రా మల్లికార్జున్ ,బండారు సునీత, భూక్య సుభద్ర , యర్రా రంజిత్, మీనాల మల్లికార్జున, మగిభద్రయ్య, డోంగ్రో శంకర్ ,హెచ్ పీరయ్య, జి పున్నయ్య, జివి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి

**-ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



గడువులోగా జాతీయ రహదారుల పనులు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాల మంజూరు,ప్రగతిపై సమీక్షించారు. హైద్రాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఖమ్మం నుండి సూర్యాపేట ఎంట్రీ వద్ద ఫై ఓవర్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంబించాలని, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల ప్రగతి, ఖమ్మం దేవరపల్లి ధమ్సలాపూరం వద్ద ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ల కోసం అయ్యే భూసేకరణ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని దానికి అనుగుణంగా ఎన్ హెచ్ ఏ ఐ కి లేఖ రాయాలని, తదనుగుణంగా వెంటనే పనులు ప్రారంభమయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ధమ్సలాపూరం ఎగ్జిట్ / ఎంట్రీ పాయింట్ ల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వెంబడి నూతన కలెక్టరేట్ వరకు సర్వీస్ రోడ్డులను కూడా పూర్తి చేసినట్లయితే ఖమ్మంలో ట్రాఫిక్ నియంత్రణకు మరింత సహకరిస్తుందని తెలిపారు, కావున సర్వీస్ రోడ్డులను సత్వరమే మంజూరుచేయాలని కోరారు అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఖమ్మం కురవి రోడ్డు, ఖమ్మం కోదాడ రోడ్డు పురోగతిపై సమీక్ష చేసారు. నెహ్రూ నగర్ కొత్తగూడం జాతీయ రహదారి, టెండర్ల దశలో ఉందని, టెండర్ పూర్తికాగానే వాటి నిర్మాణ పనులు మొదలు పెడ్తామని శ్రీమతి దాసరి హరిచందన తెలియజేశారు. చిల్లకల్లు (హైద్రాబాద్- విజయవాడ జాతీయ రహదారి) క్రాస్ రోడ్డు నుండి బోనకల్లు, వైరా, తల్లాడ నుండి కొత్తగూడం వరకు జాతీయ రహదారి మంజూరు కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని త్వరలోనే మంజూరు అవుతుందని మంత్రి తుమ్మల తెలియజేశారు.

# ఉత్తమ సేవలు అందించాలి

-ప్రజల మనస్సులో చిరకాలం నిలవాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఉత్తమ సేవలు అందించి, మనస్సులో చిరకాలం నిలవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం రూరల్ మండలం పెద్ద వెంకటగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గోకినపల్లి నాగమణి ని కలెక్టర్ సన్మానించారు.11 సంవత్సరాల పాటు నేలకొండపల్లి మండల గోకినపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా విశిష్ట సేవలు అందించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మెలిసి విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన నాగమణి ని కలెక్టర్ అభినందించారు. గ్రామ ప్రజల్లో అనుభవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇటీవలి బదిలీల్లో నాగమణి, నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం నుండి ఖమ్మం రూరల్ మండలం పెద్ద వెంకటగిరి కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలి

-వైద్య,పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

-జాజిరి శ్రీనివాస్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో సత్తుపల్లి :**
ప్రతి ఏటా వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించి డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుందని, సీజనల్ వ్యాధులను అరికట్టాలని సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ అన్నారు, మంగళవారం తాళ్లమడ గ్రామంలోని దళిత కాలనీలో డ్రైనేజీ సమస్యలపై సర్వే కార్యక్రమంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య, పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి గ్రామాలలో దోమల విరుగుడికి బ్లీచింగ్ పౌడర్ పాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు, వీధులన్నీటిని శుభ్రపరచాలని, కాలనీలో డ్రైనేజీలను నిర్మించాలన్నారు, గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సునందన్ రావు, రాజేష్, మంచాలకన్నయ్య, పు న్నమయ్య, జగపతిరావు, కోటమర్తి కృష్ణ, కొలికపోగు కృష్ణ, దాసు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం




-పేదలకు పెద్ద కొడుకుల సీఎం రేవంత్ రెడ్డి


-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టింది

-గత బిఆర్ఎస్ పాలన ఎన్నో అప్పుల్ని రాష్ట్రానికి మిగిల్చింది

**పినపాక/తరంగాలు**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అప్పుల్ని రాష్ట్రానికి మిగిల్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచిందని ఎమ్మెల్యే పాయం అన్నారు. రైతులకు రుణమాఫీ చేయడం అంత తేలికైన విషయం కాదని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని ఈ సందర్భంగా తెలియజేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభిస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఎవరికి ఎటువంటి సమస్య ఉన్న తనను కలిస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. పినపాక మండలం కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 33 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ ఒక వరం లాంటిదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని,అమలు చేసిన ప్రతీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు,మైనార్టీలు, రైతులు, రైతు కూలీలు, యువకులకు,నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. భద్రాచలంలో మార్చి 11న ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేశామని ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతుల యొక్క రుణాలు మాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిందని,రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులకు, నిరుపేదలకు అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ నుండి కుడి,ఎడమ కాలువలకూ నీరు విడుదల

-నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా :**
మంగళవారం ఉదయం 11 గంటలకు వైరా రిజర్వాయర్ నుండి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పంట పొలాలకు కుడి ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు .నీరు విడుదల తో రైతులందరూ సంతోషాన్ని వ్యక్తం చేయడం చేస్తున్నారు ,రైతులందరి పంట పొలాలు పండి భూములన్ని సస్యశ్యామలం కావాలని అలాగే రైతు లు బాగుంటేనే దేశం బాగుంటుందని వారు పేర్కొనడం జరిగింది.నీటి విడుదల కార్యక్రమంలో వైరా ఎస్సై వంశీకృష్ణ, డి.సి.సి అధ్యక్షులు పూవళ్ల దుర్గాప్రసాద్, టీ.పీ.సీ.సీ కార్యదర్శి కట్ల రంగారావు, వైరా , సొసైటీ చైర్మన్ బోర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ,మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరీ సీతారాములు,దాసరి దానేలు, కట్ల నాగరాజు,ధర్నా రాజశేఖర్,నంద్రు నాగరాజు మిట్టపల్లి నాగి ,బోళ్ల. గంగారావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి. ఆశోక్, వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ, అఖిలపక్షం నాయకులు కంకణాల అర్జున్ రావు మిట్టపల్లి రాఘవరావు, తోట నాగేశ్వరావు, తుళ్లూరు కోటేశ్వరరావు, నియోజకవర్గ రైతులు నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రక్రియ రాష్టానికి రోల్ మోడల్ గా ఉండాలి

-ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ప్రెస్ క్లబ్ :**
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం శర వేగంగా ముందుకు కదులుతున్నట్లు తెలుస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు అన్నారు. ఖమ్మం కేంద్రంగా ఇళ్ల స్థలాల ప్రక్రియ ఒక రోల్ మోడల్ గా తీసుకుంటూ, రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లు సమన్వయంతో చర్చించినట్లు తెలుస్తోందన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ గత ప్రభుత్వం అమలు చేయలేక పోయిందని, దానిని సత్వరమే అమలు చేసేందుకు ఖమ్మం జిల్లాను ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్ది దీనినే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం తెలిసిందన్నారు.ఆ దిశగానే శరవేగంగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. జర్నలిస్టు మిత్రులు ఎవరు కూడా ఆందోళన చె0దొద్దని , అయోమయ గందరగోళ పరిస్థితులు సృష్టించవద్దని మనకు అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నందున ఈ కీలకమైన సమయంలో ప్రతి ఒక్కరు సమన్వయంతో ఉండాలని ప్రెస్ క్లబ్ నుండి కోరుతున్నామన్నారు.

# జయశంకర్ జయంతి నివాళులు అర్పించిన పొంగులేటి శ్రీనన్న కూసుమంచి ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**తరంగాలు/పాలేరు ఆర్సి:-**
కుసుమంచి తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రదాత ఉచ్ఛ్వాస నుండి నిశ్వాస వరకు ఆయన నరనరాన ప్రవహించిన ప్రాణం తెలంగాణ ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు ఈరోజు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి పూలు చల్లి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ హాఫిజ్ గారు చాట్ల సత్యనారాయణ గారు తిప్పని సరోజినీ గారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్ గారు బానోత్ రవి చుంచు వీరారెడ్డి గోపి ఆడెపు వీరబాబు భద్రం ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 19 నుండి 27 వరకు ఆకాష్ నేషనల్ టాలెంట్ పరీక్ష

-ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 100 శాతం స్కాలర్షిప్ పొందే అవకాశం

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఆకాష్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆకాష్ నేషనల్ టాలెంట్ ఎగ్జామ్ అక్టోబర్ 19 నుండి 27 వరకు ఆన్లైన్, ఆఫ్లైన్లో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్ ఆకాశ్ ఎడికేషనల్ సెంటర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభగల పేద, మధ్యతరగతి విద్యార్థులను ఎంతో ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ దేశంలో ఉన్న 315 ఆకాష్ ఇన్స్టిట్యూట్ కేంద్రాలలో నిర్వహించనున్నామని ఈ ఎగ్జామ్ ప్రతిభ




కనబరిచిన విద్యార్థులు 100 శాతం స్కాలర్షిప్ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఐదుగురు అత్యుత్తమ విద్యార్థుల కోసం యూఎస్ఏ లోని ఫ్లోరిడాలోని కెన్నేడి స్పేస్ సెంటర్ కు ఐదు రోజులు అన్ని ఖర్చులు భరిస్తూ పర్యటనకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ పరీక్షకు నిర్ణయ తేదీలలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో ఒక గంట స్లాట్ ను ఎంచుకోవచ్చు అన్నారు. ఈ పరీక్షలో పాల్గొనదలచిన వారు ఆన్లైన్ పరీక్ష చివరి తేదీకి మూడు రోజుల ముందు ఆఫ్లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు కొరకు 200 రూపాయల పరీక్ష రుసుముతో ఫారం అందించాలన్నారు. ఆగస్టు 15 లోపు నమోదు చేసుకుంటే రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం తగ్గింపు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ డిప్యూటీ డైరెక్టర్ ఉరటి అమిత్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ రమావత్ లక్ష్మణ్, ఏ.బి.హెచ్ కెవి.సుదర్శ్ గౌడ్,హన్మకొండ బ్రాంచ్ మేనేజర్ ఏ.నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

# టేకుమట్ల పోలీస్ ఏ ఎసై గారికి వినతిపత్రం ఇస్తున్న విసికే పార్టీ నాయకులు

**-టేకుమట్ల మండలం వ్యాప్తంగా గుడుంబాని శాశ్వతంగా నిర్మూలించాలని**
**-గుడుంబా అమ్ముతున్న వారిపై తయారీ చేస్తున్న వారిపై తగిణ చెర్యలు తీసుకోవాలని**



భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ఉన్న గౌరవ నియూలైన పోలీస్ స్టేషన్లో ఏ ఎసై గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది టేకుమట్ల మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కొంత మంది గుడుంబాని వ్యాపారంగా చేసుకొని ప్రతి రోజు గుడుంబాని తయారు చేస్తూ ఇతర గ్రామాల్లో గుడుంబా అమ్ముతున్న వాళ్ళకీ పంపిస్తున్నారు గ్రామాల్లో గుడుంబా తక్కువ డబ్బులకు అమ్మడం వల్ల పేద వర్గాల ప్రజలు బడుగు బలహీన వర్గాల ప్రజలు దళిత బహుజన సమాజం గుడుంబా తాడానికి ఆలావాటు పడుతున్నారు కల్తీ గుడుంబా తాగి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు అనారోగ్యం పాలు అవుతున్నారు గుడుంబా తాగి చాలా గ్రామాల్లో చెప్పలేనంత మంది అన్యాయం గా చనిపోతున్నారు పేద వర్గాల ప్రజల కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయి గ్రామాల్లో అనేక కుటుంబాలు గుడుంబా కి అలవాటు పడి రోడ్డుపాలు అవుతున్నారు కావుణ వెంటనే గుడుంబాని శాశ్వతంగా నిర్మూలించి గుడుంబా తయారు చేసే వాళ్ళ పై అమ్ముతున్న వాళ్లపై తగిన చెర్యలు తీకోవాలని ఏ ఎసై గారిని కోరడం జరిగింది విషయాన్నీ విన్న టేకుమట్ల పోలీస్ గారు గుడుంబా అమ్ముతున్న వారిపై తయారు చేస్తున్న వారిపై తగిన చెర్యలు వెంటనే తీసుకుంటామని హామీ ఇచ్చారు గుడుంబా తయారీ పై ఇచ్చిన పిరియదు పై స్పందించిణ టేకుమట్ల పోలీస్ గారికి ఏ ఎసై గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమంలో vck పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాలా అనిల్ కుమార్ మరియు vck పార్టీ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సరస్వతీ పాఠశాలలో కొత్తపల్లి జయశంకర్ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజు సరస్వతీ విద్యాలయం పాఠశాలలో తెలంగాణ ఉద్యమకారుడు కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య మరియు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, సుధాకర్, విష్ణు, యాసిన్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, ఆదర్శ, మాధవి , శైలజ,గంగా, మాధవి, కృష్ణవేణి, లక్ష్మి పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం 2వ రోజు కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్ పాల్గొని మాట్లాడుతూ పచ్చదనం -స్వచ్ఛదనం కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహనా ఉండాలానీ అలాగే పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించుకోవాలని త్రాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేసారు.నీటి నాణ్యతను పరీక్షించి ప్రజలకు చూపారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ జులూరు పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నాగపూరి శిరీష, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, కోల మల్లయ్య గౌడ్, బట్టు బిక్షపతి, గ్రామస్తులు బొంత మహేష్, రజిత, వేముల ఉపేందర్, అరుణ, దేవరాజు నర్సయ్య, శ్యామల సోమమ్మ, తదితరులు పాలొన్నారు.

# తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రొ. జయశంకర్ గారి జయంతి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తెలంగాణ రాష్ట్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చి తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల పరిషత్ కార్యాలయంలో మరియు మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల పరిషత్ లో సూపరింటెండెంట్ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టీఏ జే యాదిరెడ్డి, సీఓ సిహెచ్ నరేష్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ , బిల్ కలెక్టర్ సుదర్శన్ , స్థానికులు తవిటి అచ్చయ్య , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.తిమ్మాపురం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఎన్ శిరీష, ఉపాధి హామీ ఏఫ్ఏ, అంగన్వాడీ టీచర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ 100 తో ప్రాణాలు కాపాడిన బ్లూ కోట్స్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** రేపాక కీర్తన తండ్రి పేరు గిరిబాబు వయసు 20 సంవత్సరాలు తాళ్లపూస పల్లి గ్రామము కేసముద్రం మండలం అనే అమ్మాయి సోమవారం రోజూ వాళ్ళ తండ్రి ఇంట్లో మందలించినందుకు ఇంట్లో నుంచి చనిపోతానని బయటికి వచ్చి వరంగల్ రైల్వే స్టేషన్ లో ఉండి తన మేన బావ అయిన వినయ్ కి ఫోన్ చేసి పురుగుల మందు డబ్బా చూపిస్తూ నేను చనిపోతున్నాను నాకు బతకాలని లేదు అని అంటూ వీడియో కాల్ చేసి చూపెట్టగా వెంటనే అతను డయల్ 100 ఫోన్ చేసి చెప్పగా,వెంటనే కాల్ రిసీవ్ చేసుకున్న ఇంతే జారుగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లూ కోట్స్ కానిస్టేబుల్స్ రాజయ్య,శ్రీనివాసు లు స్పందించి రైల్వే స్టేషన్ చుట్టుపక్కల ప్రదేశాలలో వెతకగా ఆమె పురుగుల మందు డబ్బా పట్టుకొని రైల్వే స్టేషన్ ముందు ఎవరూ లేని ప్రదేశంలో ఉండగా బ్లూ కోట్స్ కానిస్టేబుల్ పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఆ అమ్మాయితో మాట్లాడగా ఆమె తండ్రి గిరిబాబు ప్రతిసారి మందలిస్తున్నాడని తనకు బతకాలని లేదని చనిపోవాలని ఉందని అని చెప్పగా కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి అప్పగించడం జరిగింది.డయల్ 100 కాల్ చేయడంతో వెంటనే స్పందించి ఒక అమ్మాయి ప్రాణాలు కాపాడిన బ్లూ కోట్స్ కానిస్టేబుళ్లను ఏసిపి నందిరాం నాయక్ అభినందించడం సిబ్బందిని అభినందించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- ఏ ఎస్సై మల్లేష్**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మోటకొండూరు ఏ ఎస్ఐ మల్లేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రధాన రహదారిపై రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు మోటకొండూరు ఎస్సై పాండు సూచనల మేరకు ఏ ఎస్సై మల్లేశ్ సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్, డయల్ 100,మూఢనమ్మకాలపై ప్రజలకు , అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై మల్లేశ్ మట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు దూరంగా వుండాలన్నారు. అలాగే సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని వీటికి దూరంగా వుండాలన్నారు. బాల్య వివాహాలు నేరమని తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ద్వీచక్ర వాహనదారుడు హెల్మెంట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రయివేట్ థర్డ్ పార్టి లోన్ యాప్ లలో లోన్ తీసుకొని ఇబ్బందులకు గురికావద్దని సూచించారు.మెయిన్ రోడ్డు పై ఉన్న దుకాణదారులు సెంట్రల్ లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి , వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు నివారించేందుకు పోలీసువారికి సహాయపడాలి.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటేశ్, పరశురామ్, ముత్తయ్య, స్థానికులు రామక్రిష్ణ , రాజు, నాగయ్య, ఉపేందర్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సమస్యలు మరియు గిరిజన పోడు భూమి రైతుల రుణాల అంశాలపై సమీక్ష.






**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /** మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి అటవీ సంబంధిత మరియు పోడు రైతులకు రుణాలు మంజూరు తదితర అంశాలపై జిల్లాలోని అన్ని బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజన రైతులందరికీ వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు అందరు అధికారులను ఆదేశించారు. రైతులందరికీ సురక్ష బీమా, జీవన జ్యోతి బీమా 456 సంవత్సరానికి గాను బీమా చేయించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. బ్యాంక్ అధికారులు రుణాలు మంజూరు పై ఇన్సూరెన్స్ చెయ్యాలి అని రైతులపై ఒత్తిడి చేయరాదని ఆదేశించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు అధికారులకు జూన్ మీటింగ్ నిర్వహించి రుణ మంజూరు పై దిశ నిర్దేశం చేయవలసిందిగా ఐటిడిఎపిఓ రాహుల్ కు సూచించారు. జిల్లాలో 23 మంది మహిళలు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తీసుకొని వచ్చారు. వారికి సరైన రుణం మంజూరు చేయటం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు మరియు దాతలు ఇచ్చిన అద్య చెల్లించనటువంటి భవనాలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఉచిత కరెంటు సరఫరా చేయడం జరుగుతుందని ప్రతిపాదనను ఆగస్టు 15 లోపు సమర్పించవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు బోర్ వేసుకునేందుకు అటవీ శాఖ నుంచి అనుమతులు త్వరితగతిన మంజూర ఎలా చూడాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కోరారు. వేసిన బోర్లకు ఉచిత విద్యుత్ ను అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీ లోపు జిల్లాలోని ఒక గ్రామంలో పోడు వ్యవసాయం చేసే రైతులు అందరికీ ఉచిత విద్యుత్ అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీఎల్ ఎస్సీ బికం సింగ్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మరియు అన్ని బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**-తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ కూడా నివాసయోగ్యకం మైనటువంటి పట్టా స్థలాలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఖచ్చితంగా మొదటి ప్రాధాన్యత కల్పించి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, ఆలేరు పట్టణ అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గంగాదారి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆకు పూజలో పాల్గొన్న గొంగిడి దంపతులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం స్వామివారి ఆలయంలో మంగళవారం రోజును పురస్కరించుకొని క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారి ఆకు పూజలో పాల్గొనడం జరిగింది.

# మొరిపిరాలలో మహాజన నేత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం మొరిపిరాల గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్, మాదిగ యూత్, ఉపకుల నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పియాస్ సీనియర్ నాయకులు ముప్పిడి స్వామి మాదిగ సమన్వయం చేయగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీయస్ జిల్లా సమన్వయ కర్త యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడం జరిగింది అని యస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనేది మాదిగ మరియు ఉపకులాల ఆకాంక్ష మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాట ఫలితంగా ఆగస్టు 01 న సుప్రీం కోర్టు ద్వారా యస్సీ ల వర్గీకరణ న్యాయ బద్ధమైనదని తీర్పునివ్వడం పీడిత వర్గాల జీవితాలకు కొత్త మలుపు అని ఈ వర్గీకరణ ద్వారా యస్సీలలో ఉండే 59 ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన ప్రకారంగా న్యాయం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా సబ్బండ కులాల కొరకై అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగ కు ఉందని స్పష్టం చేశారు. ఈ 30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరవీరులకు ఇది అంకితమని మాట్లాడారు. అంతేగాక ఈ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ కు అండ దండలుగా ఉన్న సబ్బండ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. దండోరా ఉద్యమంలో మొరిపిరాల గ్రామం కీలక భూమిక పోషించిందని అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో...యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు ముప్పిడి మహేష్ మాదిగ, ముప్పిడి సాయిలు మాదిగ, ముప్పిడి నర్సయ్య మాదిగ,ఉపకులాల నాయకులు ఇంద్రపల్లి రవి బైండ్ల,ముప్పిడి శివ మాదిగ, ముప్పిడి అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతువేదిక నందు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్( దృశ్యశ్రవణ ) విధానం ద్వారా అవగాహన కార్యక్రమంలో భాగంగా రైతులకు నిమ్మ మరియు బత్తాయి తోటలో చీడపీడల యాజమాన్యం అనే అంశం మీద శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది మరియు రైతుల సందేహాలను కూడా అడిగి తెలుసుకుని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారినీ సిహెచ్ మనీషా మరియు ఇతర రైతువేదిక విస్తరణాధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## యస్సీ రిజర్వేషన్ సాధించిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట(యాదాద్రి ) మండలం మాసాయిపేట గ్రామంలో యస్సీ రిజర్వేషన్ సాధించిన సందర్భంగా మాసాయిపేట గ్రామంలో ఎమ్మార్పియాస్ మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాకాయలు పేల్చి స్వీట్లు పంచి డిజే సాంగ్స్ తో సంబరాలు చేసుకోవడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఏడుగురు జడ్జిలకు మాదిగల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు సుంచు ప్రేమ్ కుమార్ మాదిగ,బీసి నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కొల లింగం గౌడ్, పాండవుల ప్రకాష్ గౌడ్, మాజీ పదో వార్డు మెంబర్ సుంచు వినోద్, మైనార్టీ నాయకులు యం డీ బురాన్, ఎస్సీ ఉపకులా నాయకుడు ఒగ్గు కిషన్ బైండ్ల, ఎమ్మార్పీయస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లారం నాగరాజు మాదిగ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు సుంచు బాబు మాదిగ, సుంచు భాస్కర్ మాదిగ, సుంచు చింటూ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు మైలారం మహేష్ మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య సుంచు శ్రావణ్ మాదిగ, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సుంచు స్వామి మాదిగ ,సుంచు రఘు మాదిగ, సుంచు శరత్ మాదిగ, ఒగ్గు కార్తీక్ బైండ్ల,గ్యార మహేష్ మాదిగ, మైలారం ఉదయ్ మాదిగ,గ్యార సురేష్ మాదిగ,ఒగ్గు అనిల్ బైండ్ల, సంకటి చింటూ? మాదిగ,సుంచు సాయికుమార్ మాదిగ,సుంచు జస్వంత్ మాదిగ,గ్యార చింటూ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలలో పాల్గొని గ్రామాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలి





**-జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మంగళవారం నాడు గుండాల మండలం మాసనపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నిర్వహించిన మంచినీటి నల్లాల మరమ్మత్తులు, వాష్ రూమ్ రిపేర్లు, కిచెన్ ప్లాస్టరింగ్ పనులను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. 4వ తరగతి విద్యార్థులతో గణిత శాస్త్రం లెక్కలు చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామనర్సరీని పరిశీలించి మొక్కల షిఫ్టింగ్ గ్రేడింగ్, వచ్చే సంవత్సరానికి కన్వర్షన్ కోసం సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. గ్రామంలో ఉన్న 3 మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గూడ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ జల కుమారి, ఆర్ డబ్ల్యూ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, ఇంచార్జ్ ఎంపీవో ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిజిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఓ.పి. సేవల వివరాలు,మందులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈనెలలో ప్రసవం అవుతున్న గర్భిణీ స్త్రీల క్యాలెండర్ వివరాలను పరిశీలించారు. నార్మల్ డెలివరీ అయ్యేలాగా గర్భిణీ స్త్రీలను, వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలని, అందుకు తగిన సలహాలు ఇవ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు సంబంధించిన మందులన్ని ఆరోగ్య కేంద్రాలలో ఉండాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి కేసులు ఏమైనా వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. కేసులు బయటపడితే జ్వర సర్వే చేయాలని ఆశా సిబ్బందికి సూచించారు .కార్యక్రమంలో డాక్టర్ వనజ ఉన్నారు.



# రేపుతిథి భోజనం 2

**-07.08.24 బుధవారం రోజున మన జుకల్ పాఠశాలలో దాత**

**తరంగాలు న్యూస్ భూపాలపల్లి జిల్లా**

సమ్మయ్య సార్ గారు స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లం పదోన్నతి పొందిన సందర్భంలో వారి ఆర్థిక సహకారంతో 250 విద్యార్థుల కు సంపూర్ణ భోజన0 అందించుట.డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆదేశానుసారం పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని పెంచి,తద్వారా నాణ్యమైన విద్యను అందించడంతోపాటు,పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించే లక్ష్యంతో,తిథి భోజనం అనే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది.

**తిథి భోజనం యొక్క లక్ష్యం:-**

మన కుటుంబంలో జరుపుకునే వివాహ,జన్మదినోత్సవములు, చిన్న చిన్న వేడుకల సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులకు ఒక పూట ఒక అరటి పండు కానీ, స్వీట్ కానీ, అల్పాహారం లాంటివి కానీ,సంపూర్ణ భోజన0 అందిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయుట.మన ప్రాథమిక పాఠశాల లో 12 సంవత్సరాలు పని చేసి పదోన్నతి పై వెళ్లిన సమ్మయ్య సార్ గారు సుమారు 250 ప్రాథమిక పాఠశాల, మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు, సంపూర్ణ పూర్తి భోజనాన్ని అందించుటకు ముందుకు వచ్చిన సందర్భంలో, వారికి మన జూకలు గ్రామపక్షాన, మన పాఠశాలల పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు.వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ మరింత అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటూ,జుకల్ గ్రామ విద్యార్థులు.ఉపాధ్యాయులు. అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు సభ్యులు గో.గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు.విద్యార్థుల తల్లిదండ్రులు యువజన సంఘాలు. మహిళా సంఘాలు

# ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను కొన సాగిస్తాం

**తరంగాలు /ఖమ్మం ప్రతినిధి /**
ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తామని వక్తలు ప్రతిజ్ఞా చేశారు . వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా కార్యదర్శి స్పందన అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూఖ్య ఉపేంద్ర బాయి మాట్లాడారు . తన ఆటపాటలతో తాడిత పీడిత , బహుజన ప్రజల తరపున గద్దర్ ప్రజా యుద్ధ నౌక గా మారి మరో ప్రపంచం కోసం తుపాకీ గుండు ను జీవితాంతం భరించా రని , తన సైద్ధాంతిక నిబద్ధతను కోల్పో లేదని కొనియాడారు . గద్దర్ ఏ ఆశయ సాధనకు తన జీవితాన్ని అంకితం చేశారో ఆ ఆశయ సాధనకు తాము కృషి చేస్తామని పేర్కొన్నారు . సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ విప్లవ పదానికి గద్దర్ పర్యాయ పదం గా ప్రజల హృదయాలలో చిరస్థాయి స్థానం సంపాదించు కున్నారని కొనియాడారు . ఆయన ఆశయాలను తాము సాధిస్తామని తెలిపారు . వీర నారి మణుల ఆశయ సాధన సమితి సలహాదారులు పుల్లూరి



నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు గద్దర్ తన విరచిత గేయాలు , గళం ద్వారా మలిదశ ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని , తెలంగాణ ప్రజలకు గద్దర్ నిత్య స్మరణ కరత నిలిచి పోయారని కొని యాడుతూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రకటించారు . తొలుత గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వక్తలు ఆహుతులు అందరూ గద్దర్ ఆశయాలు సాగిస్తామని ప్రతిజ్ఞ నిర్వతించారు . ఈ సందర్భంగా నే జయ శంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి , నివాళులర్పించారు . నివాళులర్పించారు . తొలి, మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ , కొత్తపల్లి జయశంకర్ సార్ అలుపు ఎరుగని పోరాటం చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ అస్తిత్వానికి సార్ ప్రతీక లాంటి వారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , నాయకులు కల్పన, జ్యోతి , చందు , త్రివేణి , భవాని , నాగమణి , జాన్ బి పార్వతి , లలిత , లక్ష్మీకాంత , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బాణోత్ బద్రు , సురభి , రవీందర్ నాయక్, నాగేశ్వరావు, కృష్ణ కార్తీక్ , ప్రకాష్ , వెంకటనారాయణ , అశోక్ ,మురళి ,జగదీష్ ,శ్రీనివాస్, సురేష్ లు పాల్గొనగా వీర నారి మణుల ఆశయ సాధన సమితి సాంస్కృతిక విభాగం గాయకులు ఫక్రుద్దీన్ , నారాయణ , కొమ్ము రమా , పెద్ద పాక విజయ లు గద్దర్ , జయ శంకర్ సార్ లను స్మరిస్తూ పాటలు పాడారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు భూపాలపల్లి సెషన్స్ కోర్ట్ నోటీసులు?



**తెలంగాణ న్యూస్ భూపాలపల్లి జిల్లా**
మాజీ సీఎం కేసీఆర్‌కు భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ కోర్ట్ నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న విచా రణకు హాజరుకావాలని స్పష్టం చేసింది. మేడిగడ్డ పిల్లర్లు కుంగడంపై నాగవెల్లి రాజలింగమూర్తి రివిజన్ పిటిషన్ దాఖలు చేయటంతో కేసీఆర్‌కు నోటీసులు ఇష్యూ చేసింది. కేసీఆర్, హరీష్‌రావుతో పాటు మొత్తం ఎనిమిది మందికి నోటీసులు జారీ చేసింది,సెషన్స్ కోర్ట్. ఇరిగేషన్ మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్,తో పాటు కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్లు హరి రామ్, శ్రీధర్, మెగా కృష్ణారెడ్డి, ఎల్ అండ్ టి కంపెనీ జనరల్ మేనేజర్ సురేష్‌కు నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తుంది....

## జెడ్పీ చైర్మన్ కమల్ రాజుకు ఘనంగా పదవి వీడ్కోలు

**-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కు జడ్పిటిసి సభ్యుల పాలకవర్గ పదవీ వీడ్కోలు సభ జడ్పీ సీఈవో వినోద్ , డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులను జిల్లా పరిషత్ సిబ్బంది మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సత్కరించారు,అనంతరం కమల్ రాజు జడ్పిటిసి సభ్యులను సత్కరించారు, అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్ లో జిల్లా పరిషత్ ఉద్యోగులను ఐదు సంవత్సరాలు పాటు పదవికి వన్నె తెచ్చే విధంగా సహకరించినందుకు సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉద్యోగులు, జడ్పిటిసిలు ఎంపీపీలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల వివిధ హోదాల్లో ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితగా ప్రో"జయశంకర్ సార్ ను ప్రకటించాలి

**-ఉద్యమ కారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు.**



**తరంగాలు /ఖమ్మం ప్రతినిధి /**
ఖమ్మం నగరంలో మంగళవారం మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ , ప్రజా గాయకుడు గద్దర్ , ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ , తెలంగాణ చిన్నమ్మగా పేరుందిన సుష్మ స్వరాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లో ఎంతో సహకరించారని వీరి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అలాగే వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు . ఇలాంటి మహనీయులను మనం కోల్పోవడం చాలా బాధాకరమని ఒక నిమిషం మౌనం పాటించారు . ఇంకా వారు జీవించి ఉంటే మరెన్నో ఉద్యమాలకు నాంది పలికి మరెన్నో సాధించేవారమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , డోకూపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , కొప్పెర జానకి రాములు , బచ్చల పద్మచారి , అడప ప్రవీణ్ కుమార్ , గజ్జి సుధాకర్ , లింగన బోయిన సతీష్ , బత్తిని మధు గౌడ్ , పమ్మి రవి , చెరుకుపల్లి నాగేశ్వరావు , పెల్లూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు , బెల్లంకొండ నాగేశ్వరావు , దరిపల్లి వీరబాబు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , తీగల రాము , రెడ్డి బోయిన వరలక్ష్మి , రచ్చ రామారావు , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , కృష్ణవేణి , పద్మ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా గ్రంధాలయంలో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి.



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా జిల్లా కార్యదర్శి వి .అర్జున్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠకులతో పాటు గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి మణి , మృదుల , నాగన్న పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పాఠశాలలో మిషన్ పరివర్తన్ టు టౌన్ సీఐ నాగార్జున

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మంగళవారం, జడ్పీహెచ్ఎస్, బక్కలవాడ స్కూల్ నందు మిషన్ పరివర్తన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వల్ల కలుగు దుష్ప్రభావాల గురించి మరియు సైబర్ నేరాలు, షీ టీం & డయల్ -100 ల యొక్క ప్రాముఖ్యత గురించి టూ టౌన్ సీ ఐ నాగార్జున అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం కరుణాకర్ రెడ్డి, కూడా పాల్గొన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# జయశంకర్ సార్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మననం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర మరువలేనిదని చెప్పారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చక్కటి ప్రావీణ్యం ఉందని చెప్పారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారని ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, జిల్లా పరిపాలన అధికారి గన్యా మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల పై గుంతలు పూడ్చడానికి కోల్డ్ మిక్స్ ఉపయోగం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
మేన్ రోడ్డుపై ఉన్న గుంతలను పుడ్చడానికి ట్రాఫిక్ కు అంతరాయము లేకుండా 10 నిమిషాల్లో గుంతలను పుడ్చే రేడిమెడ్ కోల్డ్ మిక్స్ ను కొత్త గూడెం జిల్లా లో మొదటగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం కొత్త గూడెం ద్వారా తీసుకోని వచ్చిలి మొదటగా అండర్ బ్రిడ్జి క్రింద వర్షాకాలంలో గుంతలు ఏర్పడి నీరు నిలవడం వల్ల ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు పడుతున్న గుంతను ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమక్షంలో పుడ్పించనైనది. జిల్లాలోని రహదారులపై గుంటలు లేకుండా ఏర్పాటు చేసే కార్యక్రమం మొదట కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి కలెక్టర్ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషు మరియు స్థానిక కౌన్సిలర్స్, మున్సిపాలిటీ డి ఈ రవి మరియు సానిటేషన్ ఇన్స్పెక్టర్లుచారీ,చవాన్, జవానులు నవీన్,రవి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బిజినెస్

# భారీగా తగ్గిన బంగారం వెండి ధరలు.. కారణమిదే..!




శీయ బులియన్ మార్కెట్లో మంగళవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,100 తగ్గి రూ.71,700లకు పతనమైంది. సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.72,800 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. మరోవైపు కిలో వెండి ధర వరుసగా నాలుగో రోజు రూ.2,200 నష్టపోయి రూ.82 వేలకు చేరుకున్నది. సోమవారం కిలో వెండి ధర రూ.84,200 పలికిన సంగతి తెలిసిందే. ఈ నెల రెండో తేదీ నుంచి కిలో వెండి ధర రూ.4200 తగ్గింది.రిటైల్ కొనుగోలు దారులు, జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి డిమాండ్ తగ్గడం వల్లే బంగారం ధరలు తగ్గాయని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ తెలిపారు. యూఎస్ డాలర్ మీద రూపాయి మారకం విలువ బలహీనతలు, త్వరలో పండుగల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారానికి మద్దతు లభిస్తుందని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా కొనసాగుతున్న అనిశ్చితి, మరోవైపు కేంద్రీయ బ్యాంకు డిమాండ్, తక్కువ వడ్డీరేట్లతో బంగారం ధర పెరిగే అవకాశాలు ఉన్నాయని దిలీప్ పర్మార్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 20 డాలర్లు తగ్గి 2409 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 26.94 డాలర్లకు దిగి వచ్చింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా యూఎస్ ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు నెమ్మదిగా సాగవచ్చునని భావిస్తున్నారు. అమెరికాలో ఆర్థిక మాంద్యం ముప్పు భయాలతో బంగారం ధర మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

## అమెజాన్ ఇండియా అధినేత మనీష్ తివారీ రాజీనామా.. !



ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా అధినేత మనీష్ తివారీ రాజీనామా చేశారని సమాచారం. ఎనిమిదిన్నరేండ్లుగా అమెజాన్‌తో అనుబంధం తెంచుకున్నట్లు కంపెనీ వర్గాల కథనం. మనీష్ తివారీ కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారని తెలుస్తోంది. రిటైలర్ సంస్థ యూనీ లివర్ లో ఏండ్ల తరబడి పని చేసిన అనుభవంతో 2016లో మనీష్ తివారీ అమెజాన్ లో చేరారు. అమెజాన్ ఇండియాలో కన్జూమర్ బిజినెస్'కు మనీశ్ తివారీ సారథ్యం వహించారు. ఆన్‌లైన్‌లో క్రయ, విక్రయాలపై ప్రత్యేకించి కేంద్రీకరించారు. అయితే, మనీష్ తివారీ తదుపరి కార్యాచరణ ఏమిటన్నది తెలియదని అమెజాన్ వర్గాలు తెలిపాయి. అధికార మార్పిడి కోసం అక్టోబర్ వరకూ అమెజాన్ లో కొనసాగుతారని సమాచారం.మనీష్ తివారీ నిష్క్రమణపై అమెజాన్ అధికార ప్రతినిధి స్పందిస్తూ.. 'అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్‌గా పని చేస్తున్న మనీష్ తివారీ కంపెనీ బయట అవకాశాల వైపు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆయన నాయకత్వం గత ఎనిమిదేండ్లలో భారతీయ ప్రజలకు ప్రిఫర్డ్ మార్కెట్ ప్లేస్‌గా అమెజాన్.ఇన్‌ను తీర్చి దిద్దడంలో ఇన్‌స్ట్రుమెంటల్‌గా వ్యవహరించారు' అని తెలిపారు.

## ఎయిర్‌టెల్ లాభం మూడింతలు




ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.1,612.5 కోట్ల కంటే రెండున్నర రెట్లు అధికం. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం 2.8 శాతం అధికమై రూ.38,506.4 కోట్లకు చేరుకున్నది.ఆగస్టు 5: దేశీయ టెలికం దిగ్గజాల్లో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్ లాభాలు వాయువేగంతో దూసుకుపోయాయి. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.4,160 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.

## స్పెషల్ ఎడిషన్‌తో షేక్ చేసిన బజాజ్.. అమెజాన్లోనే కొనేయొచ్చు..



భారతీయ ఆటో మార్కెట్ విద్యుత్ శ్రేణి ద్విచక్ర వాహనాలకు అడ్డాగా మారుతోంది. క్రమంగా సంప్రదాయ పెట్రోల్ ఇంజిన్ల స్థానంలో ఎలక్ట్రిక్ వేరియంట్లు మార్కెట్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. పెద్ద ఎత్తున కొత్త ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. పూర్తి పర్యావరణ హితం కావడం, మెయింటెనెన్స్ పెద్దగా లేకపోవడంతో అందరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా సిటీ పరిధిలో అవసరాలకు, ట్రాఫిక్ లో ప్రయాణానికి చాలా బాగా ఉపకరిస్తుండటంతో ప్రజలు వీటి వైపు మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా ఓలా, ఏథర్, టీవీఎస్, బజాబ్ వంటి కంపెనీలు అనేక రకాల మోడళ్లు, విభిన్న వేరియంట్లను లాంచ్ చేస్తున్నాయి. అత్యాధునిక సాంకేతికతను వీటిలో ఉంచుతున్నాయి. ఒక కంపెనీతో ఒకటి పోటీ పడి ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో బజాజ్ ఆటో మరో కొత్త స్కూటర్ ను లిమిటెడ్ ఎడిషన్ గా భారతీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. బజాజ్ చేతక్ 3201 స్పెషల్ ఎడిషన్ పేరిట రూ. 1.30లక్షలు(ఎక్స్ షోరూం) ప్రారంభ ధరతో విడుదల చేసింది. దీనికి సంబంధించిన **పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..బజాజ్ చేతక్ స్పెషల్ ఎడిషన్..**

బజాజ్ చేతక్ 3201 స్పెషల్ ఎడిషన్ ఆగస్టు ఐదో తేదీ నుంచి ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫారం అమెజాన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉంచింది. రూ. 1.23లక్షల ప్రారంభ ధర ఉంది. ఈ స్పెషల్ ఎడిషన్ ఇప్పటికే అందుబాటులో ఉన్న బజాజ్ చేతక్ టాప్ స్పెక్ ప్రీమియం వేరియంట్ ఆధారంగా రూపొందించారు. ఇది బ్రూక్లిన్ బ్లాక్‌లో సైడ్ ప్యానెల్‌లపై 'చేతక్' డీకాల్స్‌తో పూర్తి చేసి ఉంది. 2-టోన్ క్విల్టెడ్ సీటును కలిగి ఉంది.

**-బజాజ్ చేతక్ స్పెషల్ ఎడిషన్ ఫీచర్లు..**

ఇక ఈ స్పెషల్ ఎడిషన్ స్కూటర్ ఫీచర్ల చూస్తే.. టర్న్-బై-టర్న్ నావిగేషన్, మ్యూజిక్ కంట్రోల్స్, కాల్ అలర్ట్‌లతో కలర్ టీఎఫ్టీ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్‌ను కలిగి ఉంటుంది. ఇ-స్కూటర్‌లో 'స్పోర్ట్' రైడింగ్ మోడ్ కూడా ఉంది. హిల్ హోల్డ్ కంట్రోల్‌తో వస్తుందిబజాజ్ చేతక్ స్పెషల్ ఎడిషన్ స్పెసిఫికేషన్స్.. చేతక్ 3201 స్పెషల్ ఎడిషన్ స్కూటర్లో ప్రామాణిక మోడల్ వలె అదే 3.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది ఒక సారి ఛార్జ్ చేస్తే 127 కిమీల రేంజ్ ఇస్తుంది.ఇది అరై(ARAI) ధ్రువీకరించిన పరిధి. ఈ స్కూటర్ గరిష్టంగా గంటకు 73 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలుగుతుంది.

## స్పోర్ట్స్

# నేడు కొలంబో వేదికగా శ్రీలంకతో మూడో వన్డే




ఆగస్టు 7న కొలంబో వేదికగా శ్రీలంకతో వన్డే సిరీస్‌లో భారత్ చివరిదైన మూడో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కోసం, టీం ఇండియా ప్లేయింగ్ 11కి సంబంధించి ఖచ్చితంగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది.ట మొదటి రెండు వన్డేలలో ప్రదర్శన ప్రత్యేకంగా లేని ఆటగాళ్లను మినహాయించవలసి ఉంటుంది. వీరు టీమిండియా ఓటమికి కారణం అయ్యారు. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ ఇప్పటివరకు భారత్ అంచనాలకు విరుద్ధంగా సాగింది. యువ ఆటగాళ్లతో కూడిన టీమ్ ఇండియా టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసి శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసి 3-0తో గెలిచింది. అయితే, వన్డే సిరీస్‌లో కీలక ఆటగాళ్లు ఉన్నప్పటికీ భారత్ 0-1తో వెనుకంజలో ఉంది. ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లో భారత జట్టు 32 పరుగుల తేడాతో శ్రీలంక చేతిలో ఓడిపోయింది. తొలి వన్డే టై అయింది. ఇలాంటి పరిస్థితుల్లో మూడో వన్డేలో టీమిండియా ఎలాగైనా గెలవాల్సిందే.. లేకుంటే ఓటమితో సిరీస్ కోల్పోవడం ఖాయం. ఆగస్టు 7న కొలంబో వేదికగా శ్రీలంకతో వన్డే సిరీస్‌లో భారత్ చివరిదైన మూడో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కోసం, టీం ఇండియా ప్లేయింగ్ 11కి సంబంధించి ఖచ్చితంగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. మొదటి రెండు వన్డేలలో ప్రదర్శన ప్రత్యేకంగా లేని ఆటగాళ్లను మినహాయించవలసి ఉంటుంది. వీరు టీమిండియా ఓటమికి కారణం అయ్యారు.శ్రీలంకతో వన్డే సిరీస్‌కు హార్దిక్ పాండ్యా గైర్హాజరీలో అవకాశం దక్కించుకున్న శివమ్ దూబే చాలా సాధారణ ప్రదర్శన చేశాడు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్పిన్ బౌలర్లపై తన సత్తాను బట్టి భారీ హిట్స్ కొడతాడని అతడి నుంచి ఆశించారు. కానీ, అది జరగలేదు. టీమ్ ఇండియాను విజయానికి చేరువ చేసిన తర్వాత మొదటి వన్డేలో దూబే అవుట్ అయ్యాడు. మ్యాచ్‌ను ముగించలేకపోయాడు. రెండవ వన్డేలో అతను 4 బంతులు మాత్రమే ఆడాడు. కానీ, తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా అతడికి మూడో వన్డే నుంచి నిష్క్రమించే మార్గం చూపాల్సి ఉంటుంది. స్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఇటీవలి కాలంలో టీ20 ఇంటర్నేషనల్స్‌లో అద్భుత ప్రదర్శన చేసినా వన్డే మ్యాచ్‌లలో తన లయను చూపించలేకపోయాడు. శ్రీలంకతో జరిగిన తొలి, రెండో వన్డేలో అర్ష్‌దీప్ సింగ్ చివరి ఓవర్లలో చాలా పరుగులు ఇచ్చాడు. రెండో వన్డేలో అర్ష్‌దీప్‌కు ఒక్క వికెట్ కూడా దక్కలేదు. అతను 9 ఓవర్లలో 58 పరుగులు ఇచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ప్లేయింగ్ 11లో బయట కూర్చున్న ఫాస్ట్ బౌలర్లలో ఒకరికి అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రపంచకప్ ఫైనల్‌లో నెమ్మదిగా ఇన్నింగ్స్‌తో పలు విమర్శలను ఎదుర్కొన్న కేఎల్ రాహుల్. మరోసారి అభిమానుల టార్గెట్‌లో పడ్డాడు. తొలి వన్డేలో రాహుల్ 31 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, అతను మ్యాచ్‌ని పూర్తి చేయలేకపోయాడు. అదే సమయంలో, రెండవ వన్డేలో అతని ఖాతా కూడా తెరవలేకపోయాడు. అతను కేవలం 2 బంతుల్లో ఔటయ్యాడు. రాహుల్ ఆత్మవిశ్వాసం తక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో నిర్ణయాత్మక మ్యాచ్‌లో రిషబ్ పంత్‌ను వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడించే ఆలోచనలో టీమిండియా ఉంది.


## కోహ్లీ, రోహిత్ అవసరం లేదు..

### ఆశిశ్ నెహ్రా ఆసక్తికర వ్యాఖ్యలు!



భారత జట్టు ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉంది. ఈ టూర్‌లో టీ20 సిరీస్ గెలిచిన టీమిండియా.. వన్డే సిరీస్‌ను కోల్పోయే ప్రమాదంలో పడింది. మూడో వన్డేలో గెలిచి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని చూస్తోంది. అయితే ఈ పర్యటనతోనే కోచ్‌గా తన ప్రయాణాన్ని మొదలెట్టిన గౌతమ్ గంభీర్‌కు ఈ టూర్ ప్రత్యేకం అని చెప్పాలి. జట్టు ఎంపికలో తన మార్క్ చూపించిన గంభీర్.. స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అందుబాటులో ఉండాలని కోరాడు. గౌతీ విజ్ఞప్తి మేరకు వారిద్దరూ వన్డే సిరీస్ ఆడుతున్నారు. అయితే వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీ ఆడాల్సిన అవసరం లేదని భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిశ్ నెహ్రా అభిప్రాయపడ్డాడు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడానికి ఇదే మంచి అవకాశమని ఆశిశ్ నెహ్రా పేర్కొన్నాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆడించకుండా ఇతర ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడానికి శ్రీలంక వన్డే సిరీస్ రూపంలో మంచి అవకాశం దొరికింది. గౌతమ్ గంభీర్ కొత్త కోచ్ అని తెలుసు. అతను అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కొంత సమయం గడపాలని అనుకున్నాడు. కానీ కోహ్లీ, రోహిత్ గురించి గంభీర్‌కు తెలియంది ఏముంది?. అతడేమీ విదేశీ కోచ్ కాదు కదా. కొత్త ఆటగాళ్లను ప్రయత్నించడానికి గౌతీకి ఇది మంచి అవకాశం. ఇప్పుడు రెస్ట్ ఇచ్చి స్వదేశంలో సిరీస్‌లు ఉన్నప్పుడు రోహిత్, కోహ్లీలను ఆడించొచ్చు. గంభీర్ నిర్ణయాలు తప్పని నేను అనడం లేదు. సిరీస్‌లో ఇది ఓ వ్యూహం అయి ఉండొచ్చు' అని నెహ్రా అన్నాడు.

## ఫైనల్‌కి చేరిన నీరజ్ చోప్రా




అంచనాలను నిజం చేస్తూ... అభిమానుల ఆశలను నిలబెడుతూ... భారత్కు మరో స్వర్ణాన్ని అందించేందుకు... భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్లో అడుగుపెట్టాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో తుది పోరుకు అర్హత సాధించాడు. విశ్వ క్రీడల్లో క్వాలిఫికేషన్ రౌండ్లో 84 మీటర్ల దూరం ఈటె విసిరిన వారు ఆటోమెటిగ్గా ఫైనల్కు చేరుతారు. ఈ క్రమంలో నీరజ్ చోప్రా 84 మీటర్లకు దూరం ఈటెను విసిరి... ఫైనల్కు అర్హత సాధించాడు. ఇక ఫైనల్లో మరోసారి తన కెరీర్ బెస్టు నమోదు చేసి మరో స్వర్ణాన్ని భారత్కు అందించాలని నీరజ్ గట్టి పట్టుదలతో ఉన్నాడు. తొలి త్రోలోనే 89.34 మీటర్లు ఈటెను విసిరిన నీరజ్ చోప్రా సునాయసంగా ఫైనల్లో అడుగుపెట్టాడు. ఇక ఫైనల్లోనూ ఇదే త్రో మరోసారి రిపీట్ అయితే నీరజ్ చోప్రా రెండో స్వర్ణంతో మెరవడం ఖాయం. భారత్ నుంచి బరిలోకి దిగిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా క్వాలిఫికేషన్ రౌండ్లో నిరాశపరిచాడు. తొలి ప్రయత్నంలోనే 80.73 మీటర్ల దూరం ఈటెను విసిరిన జెనా... రెండో ప్రయత్నంలో ఫౌల్ అయ్యాడు. మూడోసారి 80.21 మీటర్ల దూరం ఈటె విసిరాడు. ఇప్పుడు జెనా ఫైనల్కు చేరడం వేరే అథ్లెట్ల అర్హతపై ఆధారపడి ఉంది.



## ఎన్టీఆర్..ప్రశాంత్ నీల్ మూవీకి 9న ముహూర్తం

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ దేవరతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన చుట్టమల్లె సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తారక్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత తాజాగా ఈ భారీ సినిమాకు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతూ అభిమానులను ఖుషీ చేస్తోంది. తారక్ ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ మూవీని ఆగస్టు 9న ఘనంగా ప్రారంభించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే ఆన్‌లైన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ప్రశాంత్ నీల్ సలార్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడని తెలిసిందే. ప్రస్తుతానికి ఈ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2పై ఫోకస్ పెట్టాడని ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. తారక్ కూడా దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్‌పై క్లారిటీ వచ్చిన తర్వాత ఎన్టీఆర్ 31 రెగ్యులర్ షూటింగ్ షెడ్యూల్ పై స్పష్టత రానుందని తెలుస్తోంది.

## మెగా ఫ్యామిలీ జోరు మీదుంది: నీహారిక



ఈ ఏడాది మెగా కుటుంబానికి అద్భుతంగా ఉందని మెగా డాటర్ నిహారిక కొణిదెల అన్నారు. ఆమె నిర్మాతగా వ్యవహరించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' కొత్త నటులతో దర్శకుడు యదువంశీ తెరకెక్కించారు. ఆగస్టు 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై నిహారిక మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సంవత్సరం మా కుటుంబానికి అద్భుతంగా ఉంది. మా చరణ్ అన్న సినిమా ఆస్కార్స్‌కు వెళ్లింది. మా పెదనాన్నకు (చిరంజీవి) పద్మవిభూషణ్ వచ్చింది. మా బాబాయి (పవన్ కల్యాణ్) డిప్యూటీ సీఎం అయ్యారు. అలాగే నేను కూడా నిర్మాతగా నా ఫస్ట్ సినిమాతో వస్తున్నాను. ఇలానే మీ అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మా అన్నయ్య వరుణ్‌తేజ్ నాకెప్పుడు సపోర్ట్ చేస్తూ నా వెంటే ఉంటాడు. ప్రపంచంలో అందరూ బాగుండాలని కోరుకునే మా బావ సాయిధరమ్ తేజ్ ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం తర్వాత దర్శకుడు వంశీ పేరు ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తుంది. ప్రేక్షకులకు పరిచయం ఉన్న నటీనటులను పెట్టాలి అని అనుకున్నా. కొత్తవారితో చేద్దామని వంశీ అన్నారు. కానీ, ఇప్పుడు 15 మంది టాలెంట్ ఉన్న కొత్త యాక్టర్స్‌ను ఇండస్ట్రీకి ఇచ్చాననే తృప్తిని మీరు నాకు ఇచ్చారు. సాయి కుమార్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఆగస్టు 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ ఏడాది సక్సెస్‌లాగే సినిమాను కూడా హిట్ చేయాలని కోరుతున్నా. మీ అందరికీ నచ్చుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇది అతి విశ్వాసం కాదు' అని అన్నారు.



## ఎంతపని చేశావ్ అమ్మడూ..!

### దళపతికి లేనిపోని తలనొప్పి తెచ్చిన కీర్తిసురేష్

కీర్తిసురేష్‌కు తెలుగులో మంచి క్రేజ్ ఉన్నవిషయం తెలిసిందే.. తెలుగులో మహానటి సినిమాతో ప్రేక్షకులకు దగ్గరయిన ఈ అమ్మడు.. వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. అయితే తాజాగా కీర్తిసురేష్ చేసినకామెంట్స్ పుణ్యమా అని నెటిజన్స్ దళపతి విజయ్‌ను ఓ రేంజ్‌లో ట్రోల్ చేస్తున్నారు. అసలు విషయం ఏంటంటే.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ నటుడు దళపతి విజయ్ పై ట్రోల్ జరుగుతోంది. డ్యాన్స్ సరిగా రాదని నెటిజన్లు విమర్శిస్తున్నారు. దళపతి విజయ్ ఇలా ట్రోల్ కావడానికి కారణం నటి కీర్తి సురేష్. కీర్తిసురేష్ చేసిన ఒక్క అనౌన్స్ మెంట్ కారణంగా, దళపతి విజయ్ సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్నాడు. ఇదంతా ఎందుకంటే మెగాస్టార్ చిరంజీవి కంటే దళపతి విజయ్ బెస్ట్ డ్యాన్సర్ అని కీర్తి సురేష్ కామెంట్ చేసింది.తాజాగా నటి కీర్తి సురేష్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. దళపతి విజయ్, మెగా స్టార్ చిరంజీవిలలో ఎవరు బెస్ట్ డ్యాన్సర్ అని అడిగినప్పుడు కీర్తి సురేష్ దళపతి విజయ్ పేరును చెప్పింది. దీంతో చిరంజీవి అభిమానులు ఖంగుతిన్నారు. కీర్తి అభిప్రాయం తప్పు అని చిరు అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం దళపతి విజయ్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాలో నటించాడు. రీసెంట్‌గా ఈ చిత్రం నుంచి కొత్త పాటను విడుదల చేశారు. విజయ్ డ్యాన్స్ సరిగా లేదని నెటిజన్లు విమర్శిస్తున్నారు. విజయ్ వేసిన స్టెప్పులు చాలా కామెడీగా, వెరైటీగా ఉన్నాయని నెటిజన్స్ ట్రోల్ చేస్తున్నారు. వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. దళపతి విజయ్ అభిమానులు ఈ కొత్త పాటను తెగషేర్ చేస్తున్నారు. అయితే కొంతమంది నెటిజన్స్ మాత్రం ట్రోల్ చేస్తూనే ఉన్నారు. కీర్తిసురేష్ ఏవిధంగా మెగాస్టార్ కంటే విజయ్ బెస్ట్ డాన్సర్ అని అందో..? అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కీర్తిసురేష్ ఇప్పటికైనా తన అభిప్రాయం మార్చుకుంటుందా అని నెటిజన్లు ఎదురుచూస్తున్నారు.

## ఇది నిజంగా బాధాకరం.. నేను ఆయన భార్యగా గర్విస్తా: తాప్సీ పన్ను



వివాహానంతరం కూడా నటిగా బిజీబిజీగా ఉన్నది ఢిల్లీభామ తాప్సీ పన్ను. ఆమె నటించిన ఫిర్ ఆయీ హసీనా దిల్‌రుబా, ఖేల్ ఖేల్ మే చిత్రాలు విడుదలకు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నది తాప్సీ. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన పెళ్లి గురించి, తన భర్త మథియాస్ బో గురించి ఆసక్తికరంగా మాట్లాడింది తాప్సీ 'నా భర్త పేరెన్నికగన్న వ్యాపారవేత్తకాదు. అలాగే స్టార్ క్రికెటర్ కూడా కాదు. అందుకే ఆయన గురించి ఎవరూ పెద్దగా మాట్లాడుకోరు. చాలామందికి తెలీని విషయం ఏంటంటే.. ఆయన అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అపూర్వ విజయాలను అందుకున్న బ్యాడ్మింటన్ ప్లేయర్. కొన్ని రంగాల వల్ల కొందరు లైమ్‌లైట్‌లో ఉంటారు. సినిమా వాళ్లను, క్రికెటర్లను సమాజం స్టార్లుగా చూస్తుంది. బ్యాడ్మింటన్ ఆటగాళ్లకు అంత గ్లామర్ ఉండదు. ఇది నిజంగా బాధాకరం. కానీ నేను మాత్రం ఓ అంతర్జాతీయ ఆటగాడి భార్యగా ఎప్పుడూ గర్విస్తా' అని చెప్పుకొచ్చింది తాప్సీ. డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ గత తొమ్మిదేళ్లుగా రిలేషన్‌లో ఉంది. ఈ ఏడాది మార్చి 23న ఈ జంట పెళ్లితో ఒకటైంది. ఉదయ్‌పూర్ వేదికగా బంధుమిత్రుల సమక్షంలో ఈ వివాహం జరిగిన విషయం తెలిసిందే



## బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు

స్టార్ హీరో బాలకృష్ణకు ఉన్న ఫాలోయింగ్ అంతాఇంతా కాదు. ఆయన సినిమాల గురించి ఏ అప్‌డేట్స్ వచ్చినా అవి క్షణాల్లో వైరల్‌గా మారతాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న బాలయ్య పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆయన సినిమాలకు సంబంధించిన కొన్ని వార్తలు తెగ షేర్ అవుతున్నాయి. బాలకృష్ణ –బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా (ఎన్‌బికె109) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇందులో బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నట్లు తెలుస్తోంది. ఊర్వశీ రౌతేలా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో కీలకపాత్రల్లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే బాలయ్య సరసన ప్రగ్యాలను తెరపై రెండోసారి చూడొచ్చని అభిమానులు అనుకుంటున్నారు. ఇందులో బాబీదేవోల్ విలన్‌గా కనిపించ నున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోన్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారట. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యం ఉంటుందని టాక్. ఈ ఏడాది సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న చిత్రాల్లో ఫహద్ ఫాజిల్ నటించిన 'ఆవేశం' ఒకటి. జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంది. కేవలం రూ.30 కోట్లతో నిర్మించిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ ప్రపంచవ్యాప్తంగా రూ.150కోట్లు వసూలుచేసింది. ఇప్పుడీ చిత్రాన్ని బాలకృష్ణ రీమేక్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా హక్కులను కూడా టాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana